సాక్షి
సిద్దిపేట
ఆదివారం । 24 । నవంబర్ । 2024

# సఫాయి.. నీకో సలాం!

సండే స్పెషల్



మనం మేలుకోక ముందే వాళ్లు పని మొదలు పెడుతారు. మన ఊరిని.. వీధిని.. మన కోసం శుభ్రం చేస్తారు. రెక్కలు ముక్కలు చేసుకున్నా.. బతుకులో మార్పురాని నిరుపేదలు వాళ్లు.. చీపురు పట్టి ఊడ్చి ఊడ్చి వెన్ను నొప్పితో బాధపడే శ్రామికులే పారిశుద్ధ్య కార్మికులు. అత్తెసరు వేతనం.. అందులోనూ కోత. నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన గ్లౌజ్‌లు, సబ్బులు, నూనెలు, బూట్లు ఎప్పుడోగాని ఇవ్వరు. అయినా చలికి వణుకుతూ విధులు నిర్వహించక తప్పని పరిస్థితులు. రక్షణ కరువై విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదాల బారిన పడుతూ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలోని పారిశుద్ధ్య కార్మికుల పరిస్థితి అధ్వానంగా మారింది. శనివారం తెల్లవారు జామున 'సాక్షి'పరిశీలనకు వెళ్లగా కార్మికుల దుర్భర స్థితిగతులు కళ్లకు కనిపించాయి.

- గజవెల్లి షణ్ముఖరాజు, సాక్షి, సిద్దిపేట

## న్యూస్‌రీల్

### అనుమతుల్లేని ల్యాబ్ సీజ్

**ప్రైవేట్ క్లినిక్‌పై జిల్లా వైద్యాధికారుల దాడులు**



ల్యాబ్‌ను సీజ్ చేస్తున్న జిల్లా వైద్యాధికారులు

మిరుదొడ్డి(దుబ్బాక): మండల కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ల్యాబ్‌ను జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆనంద్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ రేవతి సీజ్ చేశారు. శ్రీమల్లికార్జున క్లినిక్‌పై శనివారం ఆకస్మికంగా దాడులు చేశారు. క్లినిక్ నిర్వహణకు సరైన ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో సంబంధిత డాక్టర్‌కు షోకాజ్ నోటీసులు అందించారు. గడువు సమయంలోపు వివరణ ఇవ్వకపోతే క్లినిక్‌ను సైతం సీజ్ చేస్తామని హెచ్చరించారు. మల్లికార్జున్ క్లినిక్‌పై వరుసగా వస్తున్న ఫిర్యాదుల మేరకు కలెక్టర్ ఆదేశానుసారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా క్లినిక్‌లు ఏర్పాటు చేసి రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడితే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో మిరుదొడ్డి పీహెచ్‌సీ డాక్టర్ సమీనా సుల్తానా, సీహెచ్‌ఓ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### వచ్చే రెండు నెలలు విద్యార్థులకు కీలకం

**జిల్లా ఇంటర్ విద్యాధికారి రవీందర్‌రెడ్డి**


సిద్దిపేటఎడ్యుకేషన్: వచ్చే విద్యాసంవత్సరంలో ప్రవేశాలు పెంచేందుకు ఇప్పటి నుంచే అడ్మిషన్ డ్రైవ్‌ను చేపట్టాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి రవీందర్‌రెడ్డి సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల కళాశాలలను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామాల పాఠశాలలను ఇప్పటి నుంచే సందర్శించి పదవ తరగతి విద్యార్థులకు కళాశాలలో కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలపాలన్నారు. అవసరమైతే పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అనుమతితో విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించి మన కళాశాలలో చేరేలా ప్రయత్నించాలని చెప్పారు. గత సంవత్సరం కంటే ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని, అందుకోసం విద్యార్థులను రోజూ కళాశాలకు వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ప్రస్తుత రెండు నెలలు ఎంతో కీలకమని విద్యార్థులతో మమేకమై వారిని చదువు పట్ల ఆసక్తిని పెంచుకునేలా చేయాలన్నారు. వెనకబడిన వారి పట్ల మరింత జాగ్రత్త తీసుకుని తప్పనిసరిగా పాసయ్యేలా చదివించాలన్నారు. అర్హత ఉన్న వారు స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకునేలా చూడాలని చెప్పారు. ప్రతీ తరగతిలో బాగా చదివే విద్యార్థులుంటారని వారిని గుర్తించి ప్రత్యేక శిక్షణను అందిస్తే వారు మంచి మార్కులతో ఉత్తీర్ణసాధిస్తారని ఆ దిశగా అధ్యాపకులు దృష్టిసారించాలని సూచించారు.

### 26 నుంచి రాజ్యాంగ విలువల ప్రచారోద్యమం

**డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్**

గజ్వేల్: భారత రాజ్యాంగంపై ప్రజల్లో విస్తృతమైన అవగాహనను పెంపొందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు డీబీఎఫ్ (దళిత బహుజన ఫ్రంట్) జాతీయ కార్యదర్శి పి. శంకర్ అన్నారు. శనివారం గజ్వేల్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారోద్యమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26 నుంచి జనవరి 26 వరకు డీబీఎఫ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారోద్యమాన్ని చేపట్టడానికి నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందులోభాగంగానే సదస్సులు, సమావేశాలు, పాదయాత్రలు చేపట్టి రాజ్యాంగ విలువలైన స్వేచ్ఛ, సమానత్వం తదితర అంశాలపై ప్రజలను చైతన్యవంతుల్ని చేస్తామన్నారు. కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు, దళిత నేతలు బాల్‌నర్సు, చంద్రం, వినోద తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్, పీడీ

చిన్నకోదూరు(సిద్దిపేట): ఆదర్శ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మహిళ, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేటలో శనివారం జిల్లా స్థాయి దివ్యాంగులకు పలు విభాగాల్లో పోటీలు నిర్వహించగా.. చెస్‌లో లిఖిత్ ప్రథమ, రన్నింగ్‌లో జావేద్, క్యారమ్స్‌లో నందకిషోర్ మొదటి స్థానాల్లో నిలిచారు. హైదరాబాద్‌లో జరిగే దివ్యాంగుల రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారు. వారిని పాఠశాల హెచ్‌ఎం సతీశ్, పీడీ ప్రవీణ్‌లు అభినందించారు.

## సీసీఐలోనే రైతన్నకు 'మద్దతు'

- ఇప్పటివరకు 2.18 లక్షల క్వింటాళ్ల విక్రయం
- నిబంధనలు సడలిస్తే కొనుగోళ్లు వేగిరం
- ప్రైవేటులో ప్రభుత్వ ధరకు రూ.1000–1500 తగ్గింపు

**జిల్లాలోని సీసీఐ కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర దక్కుతోంది. ప్రైవేటు వ్యాపారులు ప్రభుత్వధర కంటే తక్కువగా చెల్లిస్తున్నారు. దీంతో సీసీఐ వైపు మొగ్గు చూపుతున్నారు. అయినప్పటికీ ప్రైవేటు కొనుగోళ్లు సైతం లక్ష క్వింటాళ్లు దాటాయి.**



కొండపాక జిన్నింగ్ మిల్లులో సీసీఐ కొనుగోళ్లను పరిశీలిస్తున్న జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు

గజ్వేల్: జిల్లాలోని 24 జిన్నింగ్ మిల్లులను సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కేంద్రాలుగా నోటిఫై చేయడంతో కొనుగోళ్లు వేగవంతమయ్యాయి. అక్టోబర్ నెలలో ప్రారంభించినా నవంబర్ మొదటి వారంలోనే కొనుగోళ్లు ఊపందుకున్నాయి. ఇప్పటివరకు 2.18 లక్షల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. ఈసారి పత్తి ఉత్పత్తులు త్వరగా మార్కెట్ బాట పట్టడమే ఇందుకు ప్రధాన కారణంగా నిలుస్తోంది. ప్రభుత్వం ప్రస్తుత సీజన్‌లో పత్తి పింజ్ పెద్దగా ఉంటే గరిష్టంగా రూ.7521, కనిష్టంగా రూ.7124 మద్దతు ధరగా నిర్ణయించింది. కానీ వ్యాపారులు తేమ పేరుతో పత్తి క్వింటాలుకు రూ.6,000–6,500 మించి చెల్లించడం లేదు. మద్దతు ధరకు రూ.1000–1500 తక్కువ. అంతేకాకండా తూకాల్లోనూ మోసాలకు పాల్పడుతున్నారు. దీనివల్ల రైతులంతా సీసీఐ వైపే మొగ్గు చూపుతుండటంతో కొనుగోళ్లు ఒక్కసారిగా పెరిగాయి. గతేడాదితో పోలిస్తే.. ఇదే సమయానికి సీసీఐ కేవలం 23 వేల క్వింటాళ్ల పత్తిని మాత్రమే కొనుగోలు చేసింది. ఈ సమయానికి పత్తి ధర ప్రభుత్వ మద్దతు ధరకు స్వల్ప తేడా మాత్రమే ఉండటంతో రైతులు సీసీఐ కేంద్రాల్లో తమ ఉత్పత్తులను అమ్ముకోవడానికి పెద్దగా ఆసక్తి చూపలేదు.

### కొన్ని ఇబ్బందులున్నాయ్

సీసీఐ తేమ శాతం 8–12లోపు ఉంటేనే కొనుగోళ్లు చేపడుతుండటం వల్ల రైతులకు కొంత ఇబ్బంది తప్పడం లేదు. ఒకవేళ తేమ శాతం 19 అపైన వస్తే తరుగు పేరిట క్వింటాలు పత్తిలో కొంత కోత పెడుతున్నారని రైతులు చెబుతున్నారు. ఇక జిల్లాలో ఇప్పటివరకు ప్రైవేటు వ్యాపారులు లక్ష క్వింటాళ్ల వరకు పత్తిని కొనుగోలు చేశారు. సీసీఐ చెల్లింపులు వారం లోపు జరుగుతుండటం వల్ల అప్పటివరకు ఆగలేక తక్షణ చెల్లింపుల కోసం చిన్న, సన్నకారు రైతులు ఇప్పటికీ ప్రైవేటు వ్యాపారులు ఆశ్రయిస్తున్నారు. మరోవైపు వ్యాపారులు ఎరువులు, పురుగుమందులు, ఇతర పెట్టుబడి కోసం అరువు తెచ్చుకున్న రైతులు అనివార్యంగా ప్రైవేటు వ్యాపారులకే తమ ఉత్పత్తులను అమ్ముకోవాల్సి వస్తోంది. గతేడాది ప్రైవేటు వ్యాపారులు 70 వేల క్వింటాళ్ల పత్తిని కొన్నారు.

### ప్రోత్సహిస్తున్నాం

జిల్లాలో పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నాం. సీసీఐ కేంద్రాల్లోనే రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకునేలా ప్రోత్సహిస్తున్నాం. కేంద్రాల వద్ద రైతులకు అవగాహన కల్పించి కొనుగోళ్లను వేగంగా పూర్తి చేయాలని సీసీఐ సిబ్బందికి సూచిస్తున్నాం.

– నాగరాజు, జిల్లా మార్కెటింగ్ అధికారి

## జిల్లా స్థాయి ఆహార భద్రత కమిటీ

- అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తాం
- వంట రుచి చూసేందుకు అధికారిని కూడా
- కలెక్టర్ మనుచౌదరి



మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేటరూరల్: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ, గురుకులాలు, మోడల్ స్కూల్, కేజీబీవీ ప్రభుత్వ దవాఖానాలలో మంచి నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో జిల్లాలోని విద్య, సోషల్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వెల్ఫేర్, సివిల్ సప్లయ్, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌లతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు జిల్లాలో ఆహారం అందించే ప్రతి విద్యాసంస్థలలో నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని మాత్రమే అందించేలా జిల్లా యంత్రాంగం అప్రమత్తం కావాలన్నారు. అదనపు కలెక్టర్ ఆధీనంలో జిల్లా స్థాయి ఆహార భద్రత కమిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అన్ని విద్యాసంస్థలలో ముఖ్యంగా సరుకులు బియ్యం, పప్పులు, నూనెలు, ఇతర వంట సరుకులు అన్ని నాణ్యమైనవి తీసుకోవాలన్నారు. ప్రతీ విద్యాసంస్థలో ఆహారం తయారు కాగానే చెక్ చేసి రుచి చూసేందుకు ఒక టెస్టింగ్ అధికారిని నియమించాలని తెలిపారు. విద్యాసంస్థలలో మెనూతో పాటుగా, న్యూట్రిషన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని, దానికై జిల్లాలోని వ్యవసాయ, ఉద్యాన, అటవీ శాఖ అధికారులతో కలిసి చర్చించాలన్నారు. పాఠశాలల్లో, ఇతర విద్యాసంస్థలలో పిల్లలకు అనీమియా, ఇతర వ్యాధుల బారిన పడకుండా తరచూ క్యాంప్ లు నిర్వహించి ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని మందులు అందించాలని వైద్యశాల ఆరోగ్యశాఖ అధికారులకు తెలిపారు.

## హైకోర్టు జడ్జి ఇంట్లో వేడుకలు



జడ్జి రమాదేవిని శాలువాతో సన్మానిస్తున్న హైకోర్టు జడ్జి శ్రవణ్ కుమార్ సతీమణి కవిత

బెజ్జంకి(సిద్దిపేట): హైకోర్టు జడ్జీ నచ్చరాజు శ్రవణ్ కుమార్ ఇంట్లో శనివారం సందడి నెలకొంది. నచ్చరాజు శ్రవణ్ కుమార్– కవిత దంపతుల ప్రథమ కూతురు మధురిమ వివాహం ప్రభాకర నర్సింహతో గత నెల 27న హైదరాబాద్‌లో జరిగింది. స్వగ్రామమైన గుగ్గిల్లలో విందు ఏర్పాటు చేశారు. కలెక్టర్ మనుచౌదరి, జడ్జి సాయిరమాదేవి, డీపీఓ దేవకీదేవి హుస్నాబాద్ ఆర్డీఓ రాంమూర్తి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ ప్రవీణ్‌లు హాజరై నూతనవధూవరులు ఆశీర్వదించారు. కలెక్టర్, జడ్జి లకు హైకోర్టు జడ్జి దంపతులు సన్మానించి మెమొంటోలను అందజేశారు.

## అప్పుడు గౌరవెల్లి .. ఇప్పుడు డిస్ట్రిబ్యూటరీ

- మరోసారి భూములను కోల్పోతున్నాం
- పచ్చని పొలాల్లోంచి కాలువ తీయొద్దు
- ఇటీవలే రూ.35 లక్షలకు కొన్నాం
- గ్రామసభలో రైతులు



గ్రామసభలో మాట్లాడుతున్న ఆర్డీఓ రామ్మూర్తి

అక్కన్నపేట(హుస్నాబాద్): గౌరవెల్లి ప్రాజెక్టులో సర్వస్వం కోల్పోగా ఏడాది క్రితం ఐదారు భూనిర్వాసిత కుటుంబాలు కట్కూర్‌లో దాదాపు రూ.30 నుంచి 35 లక్షలు వెచ్చించి భూములు కొనుగోలు చేశామని, ఇప్పుడు డిస్ట్రిబ్యూటరీ కాలువ నిర్మాణం తాము కొనుగోలు చేసిన పచ్చని పంటపొలంలోంచి తీస్తామన్నడంతో మరోసారి కోల్పోతున్నామని బాధిత రైతులు అన్నారు. అక్కన్నపేట మండలం కట్కూర్ లో డిస్ట్రిబ్యూటరీ కాలువ నిర్మాణ భూ సేకరణపై శనివారం గ్రామసభను నిర్వహించగా ఆర్డీఓ రామ్మూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు బాధిత రైతులు మాట్లాడారు తమకు దురదృష్టం వెంటాడుతుందా? గౌరవెల్లిలో సర్వం కోల్పోవడంతో ఇక్కడ భూములు కొనుగోలు చేసుకొని బతుకున్నామని, ఇప్పుడు డిస్ట్రిబ్యూటరీ కాలువ ఏకంగా జీవనాధారంగా ఉన్న పచ్చని పొలంలోంచి తీస్తామంటే ఎలా ఉండేదని చెప్పారు. తాము కొనుగోలుకు వెచ్చించినంతా డబ్బులు కూడా ఇవ్వరని, తమను మళ్లీ ముంచవద్దని చేతులెత్తి గ్రామసభలో వేడుకున్నారు. నష్టపరిహారం రూ.40లక్షల వరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**న్యాయం జరిగేలా చూస్తాం**

మరోసారి భూములు కోల్పోతున్న గౌరవెల్లి భూనిర్వాసితులకు న్యాయం జరిగేలా మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లతామని ఆర్డీఓ రామ్మూర్తి అన్నారు. భూ నిర్వాసితుల త్యాగాలు వెలకట్టలేమన్నారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి 2010లోని డిజైన్‌లు తయారైందన్నారు. కాలువల నిర్మాణ డిజైన్‌ను మార్చే అవకాశం ఉండదన్నారు. రైతులందరూ డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ డీఈ కరుణ శ్రీ, ఎంపీడీఓ భానోతు జయరాం, ఆర్‌ఐ యాదగిరి, పంచాయితీ కార్యదర్శి స్వరూప, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

### యాసంగికి విత్తనాలు, ఎరువులు సిద్ధం

**జిల్లా వ్యవసాయ అధికారి రాధిక**

దుబ్బాక: యాసంగి పంట కాలానికి రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచామని జిల్లా వ్యవసాయ అధికారి టి.రాధిక అన్నారు. శనివారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ రైతు వేదికలో యాసంగి పంటలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి పంట కోసిన తర్వాత మిగిలిన కొయ్యలను పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలియదున్నడం ద్వారా భూసారం పెంపొందించుకోవచ్చన్నారు. వరిలో చౌడు సమస్య అధికం అవుతుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని జనుము, జీలుగ, పెసర లాంటి పంటలు వేసుకోవాలన్నారు. మార్కెట్‌కు అనుగుణంగా పామాయిల్ పంటను ప్రత్యామ్నాయంగా ఎంచుకోవాలన్నారు.

## నేడు మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష

- జిల్లా వ్యాప్తంగా తొమ్మిది కేంద్రాలు
- హాజరుకానున్న 1,823 మంది విద్యార్థులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జిల్లావ్యాప్తంగా ఆదివారం నిర్వహించనున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లావ్యాప్తంగా 1,823 మంది విద్యార్థులకు గాను తొమ్మిది పరీక్ష కేంద్రాల్లో పరీక్ష నిర్వహించనున్నారు.

**పరీక్ష కేంద్రాలివే..**

ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలురు) ఎడ్యుకేషన్ హబ్ గజ్వేల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) గజ్వేల్, తెలంగాణ మోడల్ స్కూల్ హుస్నాబాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హుస్నాబాద్, ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల సిద్దిపేట, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల సిద్దిపేట, ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల సిద్దిపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇందిరానగర్ (ఏ) సిద్దిపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇందిరానగర్ (బి) సిద్దిపేట కేంద్రంలో పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటల వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.

**144 సెక్షన్ అమలు**

సిద్దిపేటకమాన్: స్కాలర్‌షిప్ పరీక్ష జరగనున్న కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ 2023 (144 సెక్షన్) నిబంధనలు అమలులో ఉంటాయని సీపీ అనురాధ తెలిపారు. జిల్లాలో తొమ్మిది పరీక్ష కేంద్రాల వద్ద పై నిబంధనలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు.

## గురుకులం నిర్వహణపై అసంతృప్తి

- డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ స్వాతిరెడ్డి సందర్శన
- వెంటనే సమస్యలను పరిష్కరించాలని ప్రిన్సిపాల్‌కు ఆదేశం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాల ఆవరణ అపరిశుభ్రంగా ఉందని, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ స్వాతి రెడ్డి అన్నారు. డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ స్వాతిరెడ్డి శనివారం ఉదయం జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీని ఆకస్మిక తనిఖీ చేశారు. గురుకులంలో భోజన నాణ్యత, వంటగది పరిసరాలు, నిల్వ ఉన్న ఆహార పదార్థాలు, డ్రైనేజీ వ్యవస్థ, బాత్‌రూంలు, తాగునీటి సరఫరాను పరిశీలించారు. గురుకులం ఆవరణలో డస్ట్ బిన్‌లు లేవని, తలుపులు లేని బాత్‌రూంలు, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయని, డ్రైనేజీ పైపులు, నీటి కుళాయిల లీకేజీ ఉన్నాయన్నారు. శానిటరీ ప్యాడ్లు బాత్‌రూంలో ఉన్నాయని తెలిపారు. వంటగది, స్టోర్ రూమ్‌ను సందర్శించి అసంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం గురుకులంలో ఉన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆహారం సక్రమంగా ఉండటం లేదని, గాజు ముక్కలు, పురుగులు వస్తున్నాయని, స్టోరేజీ ట్యాంక్ ఒక్కటే ఉండటం వల్ల ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. అనంతరం నిర్వహించిన లీగల్ అవగాహనలో 18 సంవత్సరాలు లోపు పిల్లలు పని చేయకూడదని, బాలలతో పనులు చేయించడం చట్టరీత్యా నేరమన్నారు. కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ గురుకులం ప్రిన్సిపాల్ అస్మా ఫాతిమా, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సు కౌన్సెల్ శ్రీకర్ రెడ్డి, సిద్దిపేట న్యాయసేవ సిబ్బంది శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రతీ పాఠశాలలో 'కరివేపాకు' మొక్కలు

- హైస్కూల్‌లో 10, ప్రైమరీ స్కూల్‌లో 5 మొక్కలు నాటే కార్యక్రమం
- విద్యార్థుల్లో హిమోగ్లోబిన్ పెంపునకు దోహదం
- పలురకాల పోషకాలు సైతం లభ్యం
- కలెక్టర్ మనుచౌదరి వినూత్న కార్యక్రమం

**ప్రభుత్వ పాఠశాలలో కరివేపాకు మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ మొక్కలను ప్రతీ పాఠశాలలో నాటాలని సిద్దిపేట కలెక్టర్ మనుచౌదరి నిర్ణయించారు. ఇప్పటి వరకు కరివేపాకు అందుబాటులో ఉంటే వంట నిర్వాహకులు వేసేవారు.. లేనిపక్షంలో వదిలేసేవారు. ఇక మధ్యాహ్న భోజన కూరల్లో తప్పనిసరి చేశారు.**

–సాక్షి, సిద్దిపేట



సిద్దిపేటలో కరివేపాకు మొక్కలను నాటుతున్న ఉపాధ్యాయులు

జిల్లాలోని హై స్కూల్‌లలో 10 మొక్కలు, ప్రైమరీ స్కూల్‌లలో 5 మొక్కల చొప్పున నాటాలని నిర్ణయించారు. ఇందు కోసం నర్సరీల ద్వారా మొక్కలను అందిస్తున్నారు. ఈ నెల 27వ తేదీ వరకు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, ప్రతీ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శుల సహకారంతో పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాల్లో మొక్కలు నాటనున్నారు. భోజనం చేసే సమయంలో కరివేపాకును బయట పడేయకుండా తినాలని విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు.

**పోషకాలు మెండు**

కరివేపాకులో కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, ఫాస్పరస్, జింక్, పోషకాలతోపాటు విటమిన్–సి, బి, ఇలు అధికంగా ఉంటాయి. దీంతో విద్యార్థుల్లో హిమోగ్లోబిన్ తగ్గకుండా అందరూ ఉండేందుకు దోహదపడనుంది. రోజూ దీన్ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల బోలెడన్ని ప్రయోజనాలున్నాయి. అలాగే త్వరలో మునగ మొక్కలు సైతం నాటాలని నిర్ణయించారు.

**పాఠశాలకు మొక్కలను అందిస్తున్నాం**

ప్రభుత్వ పాఠశాలలో కరివేపాకు, మునగ మొక్కలు నాటేందుకు అందజేస్తున్నాం. కరివేపాకుతో విద్యార్థులకు అనేక పోషకాలు అందుతాయి. మధ్యాహ్న భోజనం కూరలో కరివేపాకు వేస్తే విద్యార్థులు మరింత ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుంది. మూడు రోజుల్లో అన్ని పాఠశాలల్లో నాటనున్నారు.

మనుచౌదరి, కలెక్టర్, సిద్దిపేట

# సాక్షి సిద్దిపేట

ఆదివారం । 24 । నవంబర్ । 2024




చలిలో పారిశుద్ధ్య కార్మికులు



సిద్దిపేటలో రోడ్డు ఊడుస్తున్న పారిశుద్ధ్య కార్మికురాలు

# సఫాయి.. నీకో సలాం!

సండే స్పెషల్

- కోడికూతకు ముందే పనుల్లోకి, అర్ధరాత్రి వరకు వీధుల్లోనే..
- చలిలో రక్షణ కవచాలు లేకుండానే విధుల్లోకి కార్మికులు
- బండెడు చాకిరీ చేసినా బతుకు బండి నడిచేది కష్టమే
- ఉమ్మడి మెదక్ జిల్లాలో 8,847 మంది పారిశుద్ధ్య కార్మికులు

## ఊరంతా నిద్రలో.. వారంతా పనిలో..

మనం మేలుకోక ముందే వాళ్లు పని మొదలు పెడుతారు. మన ఊరిని.. వీధిని.. మన కోసం శుభ్రం చేస్తారు. రెక్కలు ముక్కలు చేసుకున్నా.. బతుకులో మార్పురాని నిరుపేదలు వాళ్లు.. చీపురు పట్టి ఊడ్చి ఊడ్చి వెన్ను నొప్పితో బాధపడే శ్రామికులే పారిశుద్ధ్య కార్మికులు. అత్తెసరు వేతనం.. అందులోనూ కోత. నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన గ్లౌజ్‌లు, సబ్బులు, నూనెలు, బూట్లు ఎప్పుడోగాని ఇవ్వరు. అయినా చలికి వణుకుతూ విధులు నిర్వహించక తప్పని పరిస్థితులు. రక్షణ కరువై విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదాల బారిన పడుతూ కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలోని పారిశుద్ధ్య కార్మికుల పరిస్థితి అధ్వానంగా మారింది. శనివారం తెల్లవారు జామున 'సాక్షి' పరిశీలనకు వెళ్లగా కార్మికుల దుర్భర స్థితిగతులు కళ్లకు కనిపించాయి. 8లో

- గజవెల్లి షణ్ముఖరాజు, సాక్షి, సిద్దిపేట

## న్యూస్‌రీల్

### అనుమతుల్లేని ల్యాబ్ సీజ్

**ప్రైవేట్ క్లినిక్‌పై జిల్లా వైద్యాధికారుల దాడులు**



ల్యాబ్‌ను సీజ్ చేస్తున్న జిల్లా వైద్యాధికారులు

మిరుదొడ్డి(దుబ్బాక): మండల కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ల్యాబ్‌ను జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆనంద్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ రేవతి సీజ్ చేశారు. శ్రీమల్లికార్జున క్లినిక్‌పై శనివారం ఆకస్మికంగా దాడులు చేశారు. క్లినిక్ నిర్వహణకు సరైన ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో సంబంధిత డాక్టర్‌కు షోకాజ్ నోటీసులు అందించారు. గడువు సమయంలోపు వివరణ ఇవ్వకపోతే క్లినిక్‌ను సైతం సీజ్ చేస్తామని హెచ్చరించారు. మల్లికార్జున్ క్లినిక్‌పై వరుసగా వస్తున్న ఫిర్యాదుల మేరకు కలెక్టర్ ఆదేశానుసారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా క్లినిక్‌లు ఏర్పాటు చేసి రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడితే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో మిరుదొడ్డి పీహెచ్‌సీ డాక్టర్ సమీనా సుల్తానా, సీహెచ్‌ఓ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

### వచ్చే రెండు నెలలు విద్యార్థులకు కీలకం

**జిల్లా ఇంటర్ విద్యాధికారి రవీందర్‌రెడ్డి**


సిద్దిపేటఎడ్యుకేషన్: వచ్చే విద్యాసంవత్సరంలో ప్రవేశాలు పెంచేందుకు ఇప్పటి నుంచే అడ్మిషన్ డ్రైవ్‌ను చేపట్టాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి రవీందర్‌రెడ్డి సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల కళాశాలలను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామాల పాఠశాలలను ఇప్పటి నుంచే సందర్శించి పదవ తరగతి విద్యార్థులకు కళాశాలలో కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలపాలన్నారు. అవసరమైతే పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అనుమతితో విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించి మన కళాశాలలో చేరేలా ప్రయత్నించాలని చెప్పారు. గత సంవత్సరం కంటే ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని, అందుకోసం విద్యార్థులను రోజూ కళాశాలకు వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ప్రస్తుత రెండు నెలలు ఎంతో కీలకమని విద్యార్థులతో మమేకమై వారిని చదువు పట్ల ఆసక్తిని పెంచుకునేలా చేయాలన్నారు. వెనకబడిన వారి పట్ల మరింత జాగ్రత్త తీసుకుని తప్పనిసరిగా పాసయ్యేలా చదివించాలన్నారు. అర్హత ఉన్న వారు స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకునేలా చూడాలని చెప్పారు. ప్రతీ తరగతిలో బాగా చదివే విద్యార్థులుంటారని వారిని గుర్తించి ప్రత్యేక శిక్షణను అందిస్తే వారు మంచి మార్కులతో ఉత్తీర్ణసాధిస్తారని ఆ దిశగా అధ్యాపకులు దృష్టిసారించాలని సూచించారు.

### 26 నుంచి రాజ్యాంగ విలువల ప్రచారోద్యమం

**డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్**

గజ్వేల్: భారత రాజ్యాంగంపై ప్రజల్లో విస్తృతమైన అవగాహనను పెంపొందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు డీబీఎఫ్ (దళిత బహుజన ఫ్రంట్) జాతీయ కార్యదర్శి పి. శంకర్ అన్నారు. శనివారం గజ్వేల్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారోద్యమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26 నుంచి జనవరి 26 వరకు డీబీఎఫ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారోద్యమాన్ని చేపట్టడానికి నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందులోభాగంగానే సదస్సులు, సమావేశాలు, పాదయాత్రలు చేపట్టి రాజ్యాంగ విలువలైన స్వేచ్ఛ, సమానత్వం తదితర అంశాలపై ప్రజలను చైతన్యవంతుల్ని చేస్తామన్నారు. కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు, దళిత నేతలు బాల్‌నర్సు, చంద్రం, వినోద తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్, పీడీ

చిన్నకోదూరు(సిద్దిపేట): ఆదర్శ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మహిళ, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేటలో శనివారం జిల్లా స్థాయి దివ్యాంగులకు పలు విభాగాల్లో పోటీలు నిర్వహించగా.. చెస్‌లో లిఖిత్ ప్రథమ, రన్నింగ్‌లో జావేద్, క్యారమ్స్‌లో నందకిషోర్ మొదటి స్థానాల్లో నిలిచారు. హైదరాబాద్‌లో జరిగే దివ్యాంగుల రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారు. వారిని పాఠశాల హెచ్‌ఎం సతీశ్, పీడీ ప్రవీణ్‌లు అభినందించారు.

# సీసీఐలోనే రైతన్నకు 'మద్దతు'

- ఇప్పటివరకు 2.18 లక్షల క్వింటాళ్ల విక్రయం
- నిబంధనలు సడలిస్తే కొనుగోళ్లు వేగిరం
- ప్రైవేటులో ప్రభుత్వ ధరకు రూ.1000–1500 తగ్గింపు



కొండపాక జిన్నింగ్ మిల్లులో సీసీఐ కొనుగోళ్లను పరిశీలిస్తున్న జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు

**జిల్లాలోని సీసీఐ కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర దక్కుతోంది. ప్రైవేటు వ్యాపారులు ప్రభుత్వధర కంటే తక్కువగా చెల్లిస్తున్నారు. దీంతో సీసీఐ వైపు మొగ్గు చూపుతున్నారు. అయినప్పటికీ ప్రైవేటు కొనుగోళ్లు సైతం లక్ష క్వింటాళ్లు దాటాయి.**

గజ్వేల్: జిల్లాలోని 24 జిన్నింగ్ మిల్లులను సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కేంద్రాలుగా నోటిఫై చేయడంతో కొనుగోళ్లు వేగవంతమయ్యాయి. అక్టోబర్ నెలలో ప్రారంభించినా నవంబర్ మొదటి వారంలోనే కొనుగోళ్లు ఊపందుకున్నాయి. ఇప్పటివరకు 2.18 లక్షల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. ఈసారి పత్తి ఉత్పత్తులు త్వరగా మార్కెట్ బాట పట్టడమే ఇందుకు ప్రధాన కారణంగా నిలుస్తోంది. ప్రభుత్వం ప్రస్తుత సీజన్‌లో పత్తి పింజ్ పెద్దగా ఉంటే గరిష్టంగా రూ.7521, కనిష్టంగా రూ.7124 మద్దతు ధరగా నిర్ణయించింది. కానీ వ్యాపారులు తేమ పేరుతో పత్తి క్వింటాలుకు రూ.6,000–6,500 మించి చెల్లించడం లేదు. మద్దతు ధరకు రూ.1000–1500 తక్కువ. అంతేకాకుండా తూకాల్లోనూ మోసాలకు పాల్పడుతున్నారు. దీనివల్ల రైతులంతా సీసీఐ వైపే మొగ్గు చూపుతుండటంతో కొనుగోళ్లు ఒక్కసారిగా పెరిగాయి. గతేడాదితో పోలిస్తే.. ఇదే సమయానికి సీసీఐ కేవలం 23 వేల క్వింటాళ్ల పత్తిని మాత్రమే కొనుగోలు చేసింది. ఈ సమయానికి పత్తి ధర ప్రభుత్వ మద్దతు ధరకు స్వల్ప తేడా మాత్రమే ఉండటంతో రైతులు సీసీఐ కేంద్రాల్లో తమ ఉత్పత్తులను అమ్ముకోవడానికి పెద్దగా ఆసక్తి చూపలేదు.

## కొన్ని ఇబ్బందులున్నాయ్

సీసీఐ తేమ శాతం 8–12లోపు ఉంటేనే కొనుగోళ్లు చేపడుతుండటం వల్ల రైతులకు కొంత ఇబ్బంది తప్పడం లేదు. ఒకవేళ తేమ శాతం 19 అపైన వస్తే తరుగు పేరిట క్వింటాలు పత్తిలో కొంత కోత పెడుతున్నారని రైతులు చెబుతున్నారు. ఇక జిల్లాలో ఇప్పటివరకు ప్రైవేటు వ్యాపారులు లక్ష క్వింటాళ్ల వరకు పత్తిని కొనుగోలు చేశారు. సీసీఐ చెల్లింపులు వారం లోపు జరుగుతుండటం వల్ల అప్పటివరకు ఆగలేక తక్షణ చెల్లింపుల కోసం చిన్న, సన్నకారు రైతులు ఇప్పటికీ ప్రైవేటు వ్యాపారులు ఆశ్రయిస్తున్నారు. మరోవైపు వ్యాపారులు ఎరువులు, పురుగుమందులు, ఇతర పెట్టుబడి కోసం అరువు తెచ్చుకున్న రైతులు అనివార్యంగా ప్రైవేటు వ్యాపారులకే తమ ఉత్పత్తులను అమ్ముకోవాల్సి వస్తోంది. గతేడాది ప్రైవేటు వ్యాపారులు 70 వేల క్వింటాళ్ల పత్తిని కొన్నారు.

### ప్రోత్సహిస్తున్నాం

జిల్లాలో పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నాం. సీసీఐ కేంద్రాల్లోనే రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకునేలా ప్రోత్సహిస్తున్నాం. కేంద్రాల వద్ద రైతులకు అవగాహన కల్పించి కొనుగోళ్లను వేగంగా పూర్తి చేయాలని సీసీఐ సిబ్బందికి సూచిస్తున్నాం.

- నాగరాజు, జిల్లా మార్కెటింగ్ అధికారి

# జిల్లా స్థాయి ఆహార భద్రత కమిటీ

- అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తాం
- వంట రుచి చూసేందుకు అధికారిని కూడా
- కలెక్టర్ మనుచౌదరి



మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేటరూరల్: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ, గురుకులాలు, మోడల్ స్కూల్, కేజీబీవీ ప్రభుత్వ దవాఖానాలలో మంచి నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో జిల్లాలోని విద్య, సోషల్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వెల్ఫేర్, సివిల్ సప్లయ్, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్‌లతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు జిల్లాలో ఆహారం అందించే ప్రతి విద్యాసంస్థలలో నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని మాత్రమే అందించేలా జిల్లా యంత్రాంగం అప్రమత్తం కావాలన్నారు. అదనపు కలెక్టర్ ఆధీనంలో జిల్లా స్థాయి ఆహార భద్రత కమిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అన్ని విద్యాసంస్థలలో ముఖ్యంగా సరుకులు బియ్యం, పప్పులు, నూనెలు, ఇతర వంట సరుకులు అన్ని నాణ్యమైనవి తీసుకోవాలన్నారు. ప్రతీ విద్యాసంస్థలో ఆహారం తయారు కాగానే చెక్ చేసి రుచి చూసేందుకు ఒక టెస్టింగ్ అధికారిని నియమించాలని తెలిపారు. విద్యాసంస్థలలో మెనూతో పాటుగా, న్యూట్రిషన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని, దానికై జిల్లాలోని వ్యవసాయ, ఉద్యాన, అటవీ శాఖ అధికారులతో కలిసి చర్చించాలన్నారు. పాఠశాలల్లో, ఇతర విద్యాసంస్థలలో పిల్లలకు అనీమియా, ఇతర వ్యాధుల బారిన పడకుండా తరచూ క్యాంప్ లు నిర్వహించి ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని మందులు అందించాలని వైద్యశాల ఆరోగ్యశాఖ అధికారులకు తెలిపారు.

# హైకోర్టు జడ్జి ఇంట్లో వేడుకలు



జడ్జి రమాదేవిని శాలువాతో సన్మానిస్తున్న హైకోర్టు జడ్జి శ్రవణ్ కుమార్ సతీమణి కవిత

బెజ్జంకి(సిద్దిపేట): హైకోర్టు జడ్జీ నచ్చరాజు శ్రవణ్ కుమార్ ఇంట్లో శనివారం సందడి నెలకొంది. నచ్చరాజు శ్రవణ్ కుమార్– కవిత దంపతుల ప్రథమ కూతురు మధురిమ వివాహం ప్రభాకర నర్సింహతో గత నెల 27న హైదరాబాద్‌లో జరిగింది. స్వగ్రామమైన గుగ్గిల్లలో విందు ఏర్పాటు చేశారు. కలెక్టర్ మనుచౌదరి, జడ్జి సాయిరమాదేవి, డీపీఓ దేవకీదేవి హుస్నాబాద్ ఆర్డీఓ రాంమూర్తి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ ప్రవీణ్‌లు హాజరై నూతనవధూవరులు ఆశీర్వదించారు. కలెక్టర్, జడ్జి లకు హైకోర్టు జడ్జి దంపతులు సన్మానించి మెమెంటోలను అందజేశారు.

# అప్పుడు గౌరవెల్లి .. ఇప్పుడు డిస్ట్రిబ్యూటరీ

- మరోసారి భూములను కోల్పోతున్నాం
- పచ్చని పొలాల్లోంచి కాలువ తీయొద్దు
- ఇటీవలే రూ.35 లక్షలకు కొన్నాం
- గ్రామసభలో రైతులు



గ్రామసభలో మాట్లాడుతున్న ఆర్డీఓ రామ్మూర్తి

అక్కన్నపేట(హుస్నాబాద్): గౌరవెల్లి ప్రాజెక్టులో సర్వస్వం కోల్పోగా ఏడాది క్రితం ఐదారు భూనిర్వాసిత కుటుంబాలు కట్కూర్‌లో దాదాపు రూ.30 నుంచి 35 లక్షలు వెచ్చించి భూములు కొనుగోలు చేశామని, ఇప్పుడు డిస్ట్రిబ్యూటరీ కాలువ నిర్మాణం తాము కొనుగోలు చేసిన పచ్చని పంటపొలంలోంచి తీస్తామన్నడంతో మరోసారి కోల్పోతున్నామని బాధిత రైతులు అన్నారు. అక్కన్నపేట మండలం కట్కూర్ లో డిస్ట్రిబ్యూటరీ కాలువ నిర్మాణ భూ సేకరణపై శనివారం గ్రామసభను నిర్వహించగా ఆర్డీఓ రామ్మూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు బాధిత రైతులు మాట్లాడారు తమకు దురదృష్టం వెంటాడుతుందా? గౌరవెల్లిలో సర్వం కోల్పోవడంతో ఇక్కడ భూములు కొనుగోలు చేసుకొని బతుకున్నామని, ఇప్పుడు డిస్ట్రిబ్యూటరీ కాలువ ఏకంగా జీవనాధారంగా ఉన్న పచ్చని పొలంలోంచి తీస్తామంటే ఎలా ఉండేదని చెప్పారు. తాము కొనుగోలుకు వెచ్చించినంతా డబ్బులు కూడా ఇవ్వరని, తమను మళ్లీ ముంచవద్దని చేతులెత్తి గ్రామసభలో వేడుకున్నారు. నష్టపరిహారం రూ.40లక్షల వరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**న్యాయం జరిగేలా చూస్తాం**

మరోసారి భూములు కోల్పోతున్న గౌరవెల్లి భూనిర్వాసితులకు న్యాయం జరిగేలా మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లతామని ఆర్డీఓ రామ్మూర్తి అన్నారు. భూ నిర్వాసితుల త్యాగాలు వెలకట్టలేమన్నారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి 2010లోని డిజైన్‌లు తయారైందన్నారు. కాలువల నిర్మాణ డిజైన్‌ను మార్చే అవకాశం ఉండదన్నారు. రైతులందరూ డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణానికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ డీఈ కరుణ శ్రీ, ఎంపీడీఓ భానోతు జయరాం, ఆర్ఐ యాదగిరి, పంచాయితీ కార్యదర్శి స్వరూప, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## యాసంగికి విత్తనాలు, ఎరువులు సిద్ధం

**జిల్లా వ్యవసాయ అధికారి రాధిక**

దుబ్బాక: యాసంగి పంట కాలానికి రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచామని జిల్లా వ్యవసాయ అధికారి టి.రాధిక అన్నారు. శనివారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ రైతు వేదికలో యాసంగి పంటలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి పంట కోసిన తర్వాత మిగిలిన కొయ్యలను పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలియదున్నడం ద్వారా భూసారం పెంపొందించుకోవచ్చన్నారు. వరిలో చౌడు సమస్య అధికం అవుతుందని, దీన్ని దృష్టిలో పెట్టుకొని జనుము, జీలుగ, పెసర లాంటి పంటలు వేసుకోవాలన్నారు. మార్కెట్‌కు అనుగుణంగా పామాయిల్ పంటనును ప్రత్యామ్నాయంగా ఎంచుకోవాలన్నారు.

# నేడు మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష

- జిల్లా వ్యాప్తంగా తొమ్మిది కేంద్రాలు
- హాజరుకానున్న 1,823 మంది విద్యార్థులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జిల్లావ్యాప్తంగా ఆదివారం నిర్వహించనున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లావ్యాప్తంగా 1,823 మంది విద్యార్థులకు గాను తొమ్మిది పరీక్ష కేంద్రాల్లో పరీక్ష నిర్వహించనున్నారు.

**పరీక్ష కేంద్రాలివే..**

ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలురు) ఎడ్యుకేషన్ హబ్ గజ్వేల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) గజ్వేల్, తెలంగాణ మోడల్ స్కూల్ హుస్నాబాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హుస్నాబాద్, ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల సిద్దిపేట, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల సిద్దిపేట, ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల సిద్దిపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇందిరానగర్ (ఏ) సిద్దిపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇందిరానగర్ (బి) సిద్దిపేట కేంద్రంలో పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటల వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.

**144 సెక్షన్ అమలు**

సిద్దిపేటకమాన్: స్కాలర్‌షిప్ పరీక్ష జరగనున్న కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ 2023 (144 సెక్షన్) నిబంధనలు అమలులో ఉంటాయని సీపీ అనురాధ తెలిపారు. జిల్లాలో తొమ్మిది పరీక్ష కేంద్రాల వద్ద పై నిబంధనలు అమల్లో ఉంటాయని పేర్కొన్నారు.

# గురుకులం నిర్వహణపై అసంతృప్తి

- డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ స్వాతిరెడ్డి సందర్శన
- వెంటనే సమస్యలను పరిష్కరించాలని ప్రిన్సిపాల్‌కు ఆదేశం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాల ఆవరణ అపరిశుభ్రంగా ఉందని, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ స్వాతి రెడ్డి అన్నారు. డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ స్వాతిరెడ్డి శనివారం ఉదయం జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజీని ఆకస్మిక తనిఖీ చేశారు. గురుకులలో భోజన నాణ్యత, వంటగది పరిసరాలు, నిల్వ ఉన్న ఆహార పదార్థాలు, డ్రైనేజీ వ్యవస్థ, బాత్‌రూంలు, తాగునీటి సరఫరాను పరిశీలించారు. గురుకులం ఆవరణలో డస్ట్ బిన్‌లు లేవని, తలుపులు లేని బాత్ రూంలు, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయని, డ్రైనేజీ పైపులు, నీటి కుళాయిల లీకేజీ ఉన్నాయన్నారు. శానిటరీ ప్యాడ్లు బాత్‌రూంలో ఉన్నాయని తెలిపారు. వంటగది, స్టోర్ రూమ్‌ను సందర్శించి అసంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం గురుకులంలో ఉన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆహారం సక్రమంగా ఉండటం లేదని, గాజు ముక్కలు, పురుగులు వస్తున్నాయని, స్టోరేజీ ట్యాంక్ ఒక్కటే ఉండటం వల్ల ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. అనంతరం నిర్వహించిన లీగల్ అవగాహనలో 18 సంవత్సరాలు లోపు పిల్లలు పని చేయకూడదని, బాలలతో పనులు చేయించడం చట్టరీత్యా నేరమన్నారు. కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ గురుకులం ప్రిన్సిపాల్ అస్మా ఫాతిమా, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సు కౌన్సెల్ శ్రీకర్ రెడ్డి, సిద్దిపేట న్యాయసేవ సిబ్బంది శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ప్రతీ పాఠశాలలో 'కరివేపాకు' మొక్కలు

- హైస్కూల్‌లో 10, ప్రైమరీ స్కూల్‌లో 5 మొక్కలు నాటే కార్యక్రమం
- విద్యార్థుల్లో హిమోగ్లోబిన్ పెంపునకు దోహదం
- పలురకాల పోషకాలు సైతం లభ్యం
- కలెక్టర్ మనుచౌదరి వినూత్న కార్యక్రమం

**ప్రభుత్వ పాఠశాలలో కరివేపాకు మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ మొక్కలను ప్రతీ పాఠశాలలో నాటాలని సిద్దిపేట కలెక్టర్ మనుచౌదరి నిర్ణయించారు. ఇప్పటి వరకు కరివేపాకు అందుబాటులో ఉంటే వంట నిర్వాహకులు వేసేవారు.. లేనిపక్షంలో వదిలేసేవారు. ఇక మధ్యాహ్న భోజన కూరల్లో తప్పనిసరి చేశారు.**

-సాక్షి, సిద్దిపేట



సిద్దిపేటలో కరివేపాకు మొక్కలను నాటుతున్న ఉపాధ్యాయులు

జిల్లాలోని హై స్కూల్‌లలో 10 మొక్కలు, ప్రైమరీ స్కూల్‌లలో 5 మొక్కల చొప్పున నాటాలని నిర్ణయించారు. ఇందు కోసం నర్సరీల ద్వారా మొక్కలను అందిస్తున్నారు. ఈ నెల 27వ తేదీ వరకు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, ప్రతీ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శుల సహకారంతో పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాల్లో మొక్కలు నాటనున్నారు. భోజనం చేసే సమయంలో కరివేపాకును బయట పడేయకుండా తినాలని విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు.

**పోషకాలు మెండు**

కరివేపాకులో కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, ఫాస్పరస్, జింక్, పోషకాలతోపాటు విటమిన్–సి, బి, ఇలు అధికంగా ఉంటాయి. దీంతో విద్యార్థుల్లో హిమోగ్లోబిన్ తగ్గకుండా అందరూ ఉండేందుకు దోహదపడనుంది. రోజూ దీన్ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల బోలెడన్ని ప్రయోజనాలున్నాయి. అలాగే త్వరలో మునగ మొక్కలు సైతం నాటాలని నిర్ణయించారు.

### పాఠశాలకు మొక్కలను అందిస్తున్నాం

ప్రభుత్వ పాఠశాలలో కరివేపాకు, మునగ మొక్కలు నాటేందుకు అందజేస్తున్నాం. కరివేపాకుతో విద్యార్థులకు అనేక పోషకాలు అందుతాయి. మధ్యాహ్న భోజనం కూరలో కరివేపాకు వేస్తే విద్యార్థులు మరింత ఆరోగ్యంగా ఉండేందుకు దోహపడుతుంది. మూడు రోజుల్లో అన్ని పాఠశాలల్లో నాటనున్నారు.

మనుచౌదరి, కలెక్టర్, సిద్దిపేట

## క్లుప్తంగా

### తేనెలాంటి తెలుగును మరువొద్దు

అష్టావధాన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు దత్తాత్రేయశర్మ



మాట్లాడుతున్న భానుప్రకాశ్

హవేళిఘణాపూర్(మెదక్): విద్యార్థులు తేనెలాంటి తెలుగును మరిచిపోకుండా బాల్యం నుంచే తెలుగులో మాట్లాడుతూ తెలుగును వెలుగులోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందని అష్టావధాన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు దత్తాత్రేయశర్మ అన్నారు. శనివారం మండల కేంద్రమైన జెడ్పీ హైస్కూల్‌లో ప్రముఖ యువ అవధాని అవుసుల భానుప్రకాశ్ అష్టావధానం , బాలసాహితీ వేత్త, స్థానిక తెలుగు ఉపాధ్యాయులు ఉండ్రాళ్ల రాజేశం రచించిన బాలలార శతకం పుస్తకావిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే సాహిత్యం వైపు విద్యార్థులు దృష్టి సారించినట్లయితే భవిష్యత్‌లో ఏ రంగంలో ఉన్న సమాజ సేవకు పాటుపడుతారన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ మధుమోహన్, హెచ్‌ఎంలు కరుణాకర్, మీరా, రాజశేఖర్, సత్యం, శశికుమార్, రాజు, శ్యామశ్రీ, ఎల్లం, యాదగిరి, చంద్రం, తిరుపతి, ఉపాధ్యాయులు నల్ల అశోక్, ఎల్లమ్మ పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు ప్రారంభం

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రం మాసాయిపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం 9వ రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ బాలుర చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. 20 జిల్లాల జట్లు పాల్గొనగా, కార్యక్రమానికి ఎంఈఓ లీలావతి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈఓ, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త కార్యదర్శి శోభన్‌బాబు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు అభిషేక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాం సుందర్ శర్మ ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షుడు రంగారెడ్డి, కార్యదర్శి హరిరంజన్ శర్మ, హెచ్‌ఎం ధర్మపురి, మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్దిరాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఊరంతా నిద్రలో.. వారంతా పనిలో..!


సిద్దిపేటలో రోడ్డు ఊడుస్తున్న కార్మికురాలు

ఊరంతా నిద్రలో ఉండగానే.. వారంతా చీపురు చేతపట్టి రోడ్లు శుభ్రం చేస్తుంటారు. రెక్కలు ముక్కలు చేసుకున్నా.. బతుకులో మార్పురాని నిరుపేదలు. వ్యాధులు, దోమల నుంచి ప్రజల ప్రాణాలు కాపాడేందుకు తమ ప్రాణాలు, ఆరోగ్యాలను పణంగా పెడుతున్నారు. సాధారణ రోజుల్లో సరే.. చలికాలంలో సైతం వారికి ఎలాంటి రక్షణ సామగ్రి అందించక పోవడంతో ఉమ్మడి మెదక్ జిల్లాలో పారిశుద్ధ్య కార్మికులు వణికిపోతున్నారు. రక్షణ కరువై విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు. కార్మికులపై అటు అధికారులు, ఇటు ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. శనివారం 'సాక్షి' పరిశీలనలో పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి.

- చలికి వణుకుతున్న పారిశుద్ధ్య కార్మికులు
- కోడికూతకు ముందే పనుల్లోకి, అర్ధరాత్రి వరకు వీధుల్లోనే
- రక్షణ కవచాలు లేకుండానే విధుల్లోకి కార్మికులు

### 8,847 మంది పారిశుద్ధ్య కార్మికులు

ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని 8,847 మంది పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తున్నారు. అందులో మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య కార్మికులు 1,839, పల్లెల్లో 7,008 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. రెండు షిఫ్ట్‌ల్లో విధులకు హాజరవుతారు. పలు మున్సిపాలిటీల్లో బయోమెట్రిక్ ద్వారా అటెండెన్స్, మరికొన్ని మున్సిపాలిటీల్లో రిజిస్టర్ ద్వారా హాజరు తీసుకుంటారు. ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఒక షిఫ్ట్, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు మరో షిఫ్ట్ పనులు చేస్తారు. కాలనీల్లో ఇంటింటికీ తిరిగి చెత్తను సేకరించడం, సైడ్ కాలువలు శుభ్రం చేయడం, రోడ్లు ఊడ్చడం వారికి కేటాయించిన ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నమైపోతున్నారు.

| జిల్లా | మున్సిపాలిటీల్లో | గ్రామాల్లో | కార్మికులు |
|---|---|---|---|
| సిద్దిపేట | 600 | 2,256 | 2,856 |
| సంగారెడ్డి | 928 | 3,048 | 3,976 |
| మెదక్ | 311 | 1,704 | 2,015 |


సిద్దిపేటలో వార్డుల్లోకి తీసుకెళ్తున్న మున్సిపల్ జవాన్

సాక్షి, సిద్దిపేట: కరోనా మహమ్మారి ప్రపంచాన్ని గడగడలాడించిన సమయంలో కరోనా వారియర్స్‌గా ముందు వరుసలో నిలిచింది వైద్య సిబ్బంది. అయితే వారి తర్వాతే ఉన్నది మరెవరో కాదు ప్రతీ రోజు మనకు కనిపిస్తునే ఉన్నా కావాల్సినంత గుర్తింపు పొందని పారిశుద్ధ్య కార్మికులు. ఇంట్లో మనిషిని ముట్టుకోవడానికే వణికే రోజుల్లో పల్లె, పట్టణాలను శుభ్రం చేస్తో బతుకుపై భరోసా కలిగించిన వీరులు వారు. వీరి శ్రమను ఎంత పొగిడినా తక్కువే. పట్టణం నిద్రపోతున్న వేళ.. విధులు నిర్వహించే వీరికి ఎటువంటి సవాళ్లు ఎదురవుతున్నాయి..? జీతభత్యాలు, గౌరవం ఏ మేరకు దక్కుతున్నాయి..? ఒకసారి వారి బతుకు చిత్రాన్ని చూస్తే అది అర్థమవుతుంది.

#### చలికి వణుకుతూ

వర్షం.. చలి, ఎండను లెక్క చేయకుండా పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వర్తిస్తుంటారు. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పనులు చేస్తుంటారు.. చలికాలంలో ఎముకలు కొరికే చలిలో.. వేసవి కాలంలో ఎండ కొడుతున్నా.. వర్షా కాలంలో వర్షానికి తడుస్తూనే పల్లెలు పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు. ప్రజల ఆరోగ్యానికి రక్షణగా నిలుస్తున్నారు. దోమలు వృద్ధి చెందకుండా దోమల మందును స్ప్రే చేస్తుంటారు. కరోనా విలయతాండవం చేస్తున్న సమయంలో సైతం ప్రాణాలను లెక్క చేయకుండా ఫ్రంట్‌లైన్ వారియర్స్‌గా పారిశుద్ధ్య కార్మికులు సేవలందించారు.

#### ప్రాణాలను పణంగా పెట్టి

రాత్రి వేళల్లో మందు బాబులతో.. వేగంగా వాహనాలు నడిపే వారితో ఇబ్బందులు తలెత్తుతుంటాయి. రాత్రి సమయంలో మెయిన్ రోడ్డను ఊడుస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదాల బారిన పడిన ఘటనలు సైతం ఉన్నాయి. ఒక వైపు వీధి కుక్కల బెడద వెంటాడుతూనే ఉంటుంది. వీరిలో అత్యధికులు మహిళలే. పురుషులతో సమానంగా వీరు విధులు నిర్వహిస్తున్నారు.

#### పలువురు మృత్యువాత

సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఈ నెల 11న నాలా శుభ్రం చేస్తూ పారిశుద్ధ్య కార్మికుడు లంబాడీ నర్సింహులు(35) ప్రమాదవశాత్తు మృతిచెందాడు. అంత్యక్రియల నిమిత్తం మున్సిపల్ కార్యాలయం నుంచి రూ.30వేలు బాధిత కుటుంబానికి అందజేశారు.

#### అవుట్ సోర్సింగ్ కార్మికులే..

మెదక్ జిల్లాలో మెదక్, రామాయంపేట, తూప్రాన్, నర్సాపూర్ మున్సిపాలిటీలు ఉన్నాయి. వీటి పరిధిలో ఒక్క మెదక్ మున్సిపాలిటీలో మాత్రమే రెగ్యులర్ కార్మి కులు ఉన్నారు. మిగితా మూడు మున్సిపాలిటీల్లో అవుట్ సోర్సింగ్ పద్ధతిన కార్మికులు పనిచేస్తున్నారు. రెగ్యులర్ కార్మికులను మినహాయిస్తే మున్సిపాలిటీ టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్లు కార్మికులను పారిశుద్ధ్య పనులకు పంపిస్తారు. మున్సిపల్ శాఖ నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్లే వేతనాలు చెల్లించాలి. కానీ కాంట్రాక్టర్లు నిబంధనల ప్రకారం వేతనాలు చెల్లించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. మొదటి నుంచి మెదక్ మున్సిపాలిటీలో ఏళ్ల తరబడి పని చేస్తున్న కార్మికులు ఇంకా సమస్యలతో సహవాసం చేస్తున్నారు. కొంతమంది అధికారులు వారి ఇళ్లలోనూ కార్మికులతో పనులు చేయించుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.


బయోమెట్రిక్ వేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

- గతేడాది నవంబర్‌లో సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలో అంబేడ్కర్‌నగర్‌లో ఊడ్చిన చెత్తను కుప్ప చేసి పారిశుద్ధ్య కార్మికురాలు దాసరి గంగవ్వ నిప్పు అంటించగా ప్రమాదవశాత్తు చీరకు అంటుకొని మృతి చెందింది. గంగవ్వ కోడలుకు అవుట్ సోర్సింగ్‌లో మున్సిపల్‌లో ఉద్యోగం ఇచ్చారు. దళిత బంధు ఇస్తామని హామీ ఇచ్చి ఇవ్వలేదు.

#### రక్షణపై పట్టింపు కరువు

ప్రజల ఆరోగ్య రక్షణకు ఎంతగానో కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల రక్షణను పట్టించుకోవడం లేదు. పారిశుద్ధ్య కార్మికులకు ప్రతీ సంవత్సరం చలికాలంలో స్వెట్టర్‌లు, చేతికి గ్లౌజులు, మాస్కులు, రూమాలు, షూ, బెల్లం, సబ్బులు, కొబ్బరి నూనె, వర్షాకాలంలో రెయిన్ కోట్‌లు ప్రభుత్వం పంపిణీ చేయాల్సి ఉండగా అది ఎక్కడా అమలు కావడం లేదు. పలు పురపాలికల్లో పర్మినెంట్ కార్మికులకు కొబ్బరి నూనె, సబ్బులు, చెప్పులు అందజేస్తున్నారు. అవుట్ సోర్సింగ్ కార్మికులకు రిఫ్లెక్టివ్ జాకెట్‌లు మాత్రమే పంపిణీ చేస్తున్నారు.



- గతంలో తెల్లవారు జామున రోడ్డు శుభ్రం చేస్తున్న సమయంలో ప్రమాదాలు జరిగి ముగ్గురు కార్మికులు మృత్యువాత పడ్డారు. 2022 నవంబర్‌లో మెదక్ పట్టణంలోని మున్సిపాలిటీ సమీపంలో కారు ఢీకొని ఇద్దరు మహిళా కార్మికులు దుర్మరణం పాలయ్యారు. అలాగే ఈ ఏడాది జూలై 28వ తేదిన విధులు నిర్వహిస్తున్న మరో పారిశుద్ధ్య అవుట్ సోర్సింగ్ కార్మికుడు కారు ఢీకొని మృత్యువాత పడ్డాడు.

#### రాత్రి తాగి వాహనాలు మీదకు వస్తున్నాయి



ఒక్కరం రోడ్డు ఊడ్చుకుంటూ వెళ్తుంటే భయమేస్తోంది. రాత్రి టైంలో తాగి బండ్లు నడిపేవారు మీదకు వస్తుంటారు. అలాగే కుక్కలు వెంబడి పడుతుంటాయి. దీంతో ఇబ్బంది అవుతుంది కానీ తప్పని పరిస్థితి. చలికి ఇబ్బంది పడుతూనే పని చేస్తున్నాం. బట్టలు, చెప్పులు, సబ్బులు, కొబ్బరి నూనె ఇస్తామని ఇవ్వలేదు. జీతాలు టైం రావడం లేదు.

–పోతుల శంకరమ్మ, నైట్ షిఫ్ట్ , పారిశుద్ధ్య కార్మికురాలు

#### చాలీచాలని జీతంతో 28 ఏళ్లుగా..



28 ఏళ్లుగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుడిగా పని చేస్తున్నా. కాల్వలు శుభ్రం చేస్తాను.... చెత్త బండి మీద వెళ్లి తడి, పొడి చెత్తను సేకరిస్తాను. మురికి కుప్పలతోనే జీవనం అవుతుంది. ఒక్కోసారి స్నానం చేసిన సైతం దుర్వాసన పోదు... దీంతో మానువడు వాసన వస్తుంది పో... అని సైతం అంటాడు. చాలీచాలని జీతంతో జీవనం సాగిస్తున్నాం. మా కష్టంకు దగ్గ ప్రతిఫలం జీతం దక్కడం లేదు. మాకు జీతాలు పెంచండి.

–గుర్రం నర్సింహులు, పారిశుద్ధ్య కార్మికుడు

#### అన్ని సౌకర్యాలు కల్పిస్తాం



ఈ ఏడాది పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తాం. ప్రతీ మూడు నెలలకు ఒకసారి హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేస్తాం. కార్మికులకు షూ, డ్రెస్‌లు, ఆయిల్, సబ్బులు, గ్లౌజులు అందజేస్తాం.

–అశ్రిత్ కుమార్, కమిషనర్, సిద్దిపేట పురపాలక సంఘం


ట్రాక్టర్‌లో చెత్త పోస్తున్న కార్మికుడు


సంగారెడ్డిలో రోడ్లు ఊడుస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

# పట్టు వదలని విక్రమార్కుడు

- డిసెబుల్ క్రికెట్‌లో అద్భుతంగా రాణింపు
- కాలికి గాయమైనా 12 ఏళ్లుగా నిరంతర సాధన
- తాజాగా ఇంటర్నేషనల్ సెలక్షన్స్ పోటీలకు ఎంపిక
- సొంత కిట్, మెరుగైన శిక్షణ పొందే స్థోమతలేక దిగాలు
- గజ్వేల్ క్రీడాకారుడు ప్రశాంత్ ప్రస్థానం


క్రికెట్ ఆడుతున్న ప్రశాంత్

గజ్వేల్: పిన్న వయస్సు నుంచి అతడికి క్రికెట్ అంటే పిచ్చి.. తన పదిహేనవ యేటా అనుకోకుండా యాక్సిడెంట్ కావడంతో మోకాలి చిప్ప గాయమై పరుగెత్తలేని స్థితికి చేరుకున్నాడు. అయినా పట్టు సడలకుండా ప్రయత్నించాడు. వికలాంగులకు కూడా డిసెబుల్ క్రికెట్ ఉంటుందని గుర్తించి అందులో ఒక్కో మెట్టు ఎక్కుతూ రాణిస్తున్నాడు గజ్వేల్ క్రీడాకారుడు ప్రశాంత్.

గజ్వేల్ పట్టణానికి శంబయ్యగారి వరమ్మ–నర్సింలు దంపతులకు ఒక్కగానొక్క కుమారుడు ప్రశాంత్. కులవృత్తి ఇస్త్రీనే వీరి జీవనాధారం. ప్రశాంత్‌కు చిన్నటి నుంచే క్రికెట్ అంటే పిచ్చి. 2010లో టెన్త్ చదువుతున్న సమయంలో యాక్సిడెంట్ కావడంతో మోకాలి చిప్పకు గాయమై పరుగెత్తలేని స్థితికి చేరుకున్నాడు. టెన్త్, ఇంటర్ పూర్తి చేశాడు. డిగ్రీని అర్ధాంతరంగా ఆపేశాడు. అయినా క్రికెట్‌పై మమకారాన్ని చంపుకోకుండా ఎక్కడ పోటీలు జరిగినా చూసి వచ్చేవాడు. కాలుసరిగా లేక ఎవరూ క్రికెట్ పోటీల్లో ఆడనివ్వలేదు. దీంతో మానసికంగా కుమిలిపోయి కొందరి మిత్రుల సహకారంతో నిరంతరం సాధన మాత్రం కొనసాగించాడు. 2012లో వికలాంగులకు కూడా క్రికెట్ ఉంటుందని తెలుసుకొని అదే ఏడాది ఏప్రిల్ నెలలో హైద్రాబాద్ అమీర్‌పేట విద్యానగర్‌లోని హిందు మహావిద్యాలయం తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఫర్ ద డిసెబుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపునకు వెళ్లాడు. అక్కడ అద్భుత ప్రతిభతో తెలంగాణ జట్టులోకి ప్రశాంత్ ఎంపికయ్యాడు. ఇప్పటి వరకు 15రాష్ట్రాల్లో తెలంగాణ తరఫున ఆడి డిసెబుల్ క్రికెట్ టీమ్‌లో ప్రధాన ప్లేయర్‌గా అవతరించాడు. తాజాగా రాజస్తాన్‌లోని జైపూర్‌లో సెలక్షన్ ఫర్ ఛాలెంజర్ ట్రోఫీ పేరిట బీసీసీఐ(క్రికెట్ కంట్రోల్ బోర్డు) సహకారంతో ఏర్పాటైన ఫిజికల్లీ ఛాలెంజ్‌డ్ క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(పీసీసీఏఐ) ఆధ్వర్యంలో 29 నుంచి డిసెంబర్ 3వరకు నిర్వహిస్తున్న పోటీలకు ఎంపికయ్యాడు. ఇక్కడ గనుక ప్రతిభ కనబరిస్తే...ఇంటర్నేషనల్ టీమ్‌కు ఎంపిక అవుతాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ వైపు వెళ్లబోతున్న ప్రశాంత్‌కు ఇప్పటికీ సొంత కిట్ లేదు. మరింత మెరుగైన శిక్షణ పొందడానికి స్థోమత లేకుండా పోయింది. ప్రస్తుతం ఇస్త్రీ పని చేసుకుంటూ తల్లిదండ్రులు, భార్యపిల్లలను అతి కష్టంగా పోషించుకుంటున్న ప్రశాంత్ ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నాడు.

#### కేసీఆర్ అభినందన


ప్రశాంత్‌ను సత్కరిస్తున్న మాజీ సీఎం కేసీఆర్

గుజరాత్‌లోని జైపూర్‌లో నిర్వహించనున్న ఛాలెంజర్ ట్రోఫీ టీమ్ 2024 పోటీలకు ఎంపికైన ప్రశాంత్‌ను మాజీ సీఎం కేసీఆర్ అభినందించారు. శనివారం ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో శాలువాతో సత్కరించారు. వైకల్యాన్ని అధిగమించి జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని, రాబోవు రోజుల్లో ఇంటర్నేషనల్ పోటీల్లో ఆడాలని ఆకాంక్షించారు.

### విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

చేగుంట(తూప్రాన్): విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండల కేంద్రమైన చేగుంటలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ చైతన్యకుమార్‌రెడ్డి కథనం మేరకు.. అనంతసాగర్ గ్రామానికి చెందిన మెండె నర్సింలు(41) చేగుంటలోని వేంకటేశ్వర కట్టమిషన్‌లో కూలీ పనులు చేస్తుండేవాడు. శనివారం కట్టమిషన్‌లో యజమాని రామారావుతోపాటు నర్సింలు రంపముకు కరెంట్ యంత్రంతో సాన పడుతున్నాడు. యంత్రానికి ఒక్కసారిగా కరెంట్ షాక్ కొట్టి ఇద్దరూ కింద పడిపోయారు. వెంటనే నార్సింగి ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా నర్సింలు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. రామారావు చికిత్స పొందుతుండగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

### బైక్‌ను ఢీకొట్టిన కారు

– ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు


శ్రీనివాస్‌రెడ్డి (ఫైల్)

మునిపల్లి(అందోల్): రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఎస్‌ఐ రాజేశ్ నాయక్ కథనం మేరకు.. రాయికోడ్ మండలం ఇందూర్ గ్రామానికి చెందిన పట్లోళ్ల శ్రీనివాస్ రెడ్డి (40) నగిరే ప్రశాంత్ బైక్‌పై శనివారం సంగారెడ్డి వైపు వస్తుండగా వెనుక నుంచి కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీనివాస్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా, ప్రశాంత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మృతుడి కుటుంబీకులు పట్లోళ్ల విజేందర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు బుదేరా పోలీసులు కేసు నమోదు చేశారు.

**గుర్తు తెలియని వాహనం ఢీకొని**

సంగారెడ్డి టౌన్ : గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరికి గాయాలయ్యాయి. రూరల్ పోలీసుల కథనం మేరకు.. శనివారం తెల్లవారుజామున రాయికోడ్ గ్రామానికి చెందిన లింగం (25), నర్సింహులు, మోహన్ ముగ్గురూ కలిసి కంది నుంచి పోతిరెడ్డిపల్లి చౌరస్తాకు ఒకే బైక్ పై వస్తున్నారు. చౌరస్తాకు రాగానే గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో లింగం అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడిన ఇద్దరిని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. లింగం మేనమామ మొగులయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.


రాత్రి వేళలో కోహీర్ ఎక్స్ రోడ్ వద్ద మంచు


రైల్వే స్టేషన్ వద్ద దట్టమైన పొగమంచు


పశువులను పొలానికి తీసుకెళ్తున్న రైతు


రైల్వే గేట్ వద్ద ఉదయిస్తున్న సూర్యుడు

### చలి.. గిలి

జిల్లాలో ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చలి తీవ్రత పెరిగింది. దీంతో జనం గజగజ వణుకుతున్నారు. రాత్రి వేళ రోడ్లపైకి వచ్చేందుకు జంకుతున్నారు. ఉదయం 8 గంటల వరకు పొగమంచు అధికంగా కురుస్తోంది. కోహీర్‌లో అయితే పరిస్థితి మరింత దారుణంగా ఉంది. రెండు రోజుల కిందట అత్యల్పంగా 9 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. శనివారం రాత్రి 'సాక్షి' బృందం కోహీర్ సందర్శించింది. అక్కడ క్లిక్‌మనిపించిన కొన్ని దృశ్యాలివి.

బగిలి శివప్రసాద్ , సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సంగారెడ్డి, బి.రాజశేఖర్, సంగారెడ్డి జోన్

### పెట్రోల్ దాడి ఘటనపై విచారణ

కల్హేర్(నారాయణఖేడ్): యువతిపై పెట్రోల్‌తో దాడి చేసి నిప్పంటించిన ఘటనపై శనివారం అడిషనల్ ఎస్పీ సంజీవరావు విచారణ చేపట్టారు. నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్‌రెడ్డితో కలిసి సిర్గాపూర్ మండలం వాసర్ గ్రామాన్ని సందర్శించారు. వాసర్ గ్రామానికి చెందిన యువతి స్నేహలతపై గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లో ప్రవేశించి పెట్రోల్‌తో దాడి చేసి నిప్పంటించి పరారైనట్లు ఫిర్యాదు మేరకు పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. బాధితురాలు హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. పోలీసులు ఆస్పత్రిలో బాధితురాలి వాంగ్మూలం నమోదు చేసుకున్నారు. అంతకు ముందు క్లూస్‌టీమ్ అధికారులు ఘటనా స్థలంలో విచారణ చేశారు. యువతిపై పెట్రోల్ దాడి జరిగిందా? ఎందుకు చేశారు, ఎవరూ చేశారనే విషయమై మిస్టరీను ఛేదించేందుకు లోతుగా విచారణ చేపట్టారు. కార్యక్రమంలో కంగ్టీ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి ఉన్నారు.